بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ    نَحْمَدُهٗ وَنُصَلِّيْ عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ    وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V, 13.06.2025 (Telugu)**

## మక్కా విజయ యుద్ధ నేపథ్యంలో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర ప్రస్తావన, ఈరాన్ - ఇజ్రాయెల్ వివాద నేపథ్యంలో దుఆలకు పిలుపు

హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 13.06.2025 తేదీన – మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, (సర్రె) ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశం

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ۔ اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ الرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔ إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔ صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

---

తషహ్హుద్, తఅవ్వుజ్, ఫాతిహా అధ్యాయం పఠించిన అనంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించారు.

కొన్ని శుక్రవారాల కంటే ముందు మక్కా విజయ ఆధారంగా ప్రాథమిక విషయాలను ప్రస్తావించి ఉంటిని. నేడు దాని మరిన్ని వివరాలను ప్రస్తావింతును.

ఈ యుద్ధానికి గల కారణాలు ఇట్లు తెలుపబడెను. దీని తక్షణ కారణమైన విషయమేమనగా హుదైబియాలో జరిగిన ఒప్పందాన్ని ఖురైషులు ఉల్లఘించిరి. మేము ఒప్పందాన్ని రద్దు చేస్తున్నాం, మేము ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)తో యుద్ధం చేస్తామని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం దూతతో ఎంతో గర్వపూరిత పద్ధతిలో స్పష్టంగా వారు చెప్పి ఉండిరి. ఈ సమాచారం మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంనకు తెలిసినప్పుడు వారు సల్లం మక్కాకు బయలు దేరిరి.

ఖురైషుల ఒప్పంద ఉల్లంఘన వివరాలిట్లు గలవు. హుదైబియా శాంతి ఒప్పందంలో ఒక షరతు ఇట్లుండెను. అరబ్ తెగలలోని ఇష్టమున్న తెగ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో ఒప్పందం కుదుర్చుకోవచ్చును. ఇష్టమున్న తెగ ఖురైషులతో ఒప్పందం కుదుర్చుకోవచ్చును. కావున హరమ్ చుట్టు ప్రక్కల నివాసమున్న బనూ బకర్, బనూ ఖజాఅ తెగలలోని బనూ ఖజాఅ తెగ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో ఒప్పందం కుదుర్చుకొనెను. వారి ప్రతిపక్ష తెగ బనూ బకర్ ఖురైష్‌తో ఒప్పందం కుదుర్చుకొనెను. తద్వారా రెండు తెగలు పరస్పర యుద్ధం నుండి సురక్షితమైయ్యెను. మూర్ఖత్వ కాలంలో బనూ ఖజాఅ మరియు బనూ బకర్‌లో వివాదముండెను. అప్పుడు బనూ ఖజాఅలోని ఒక వ్యక్తిని బనూ బకర్ హత్య చేసెను. కావున హరమ్ (పవిత్ర) ప్రాంతంలో బనూబకర్‌లోని ముగ్గురు వ్యక్తులను బనూ ఖజాఅ హత్య చేసెను. బనూ బకర్ మరియు బనూ ఖజాఅలో ఇదే స్థితిలో ఉండెను. అనగా పరస్పరం కలహాలు కొనసాగుతుండెను. ఇంతలోనే హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించిరి. కనుక ప్రజలు ఇస్లాం గురించి ఆలోచించసాగిరి. క్రొత్త విషయం వారి వద్దకు చేరెను. దీని గురించి చర్చలు మొదలైనందున పరస్పర దాడులు నిలిచి పోయెను. కాని వారు మనసులలో ఆగ్రహాన్ని దాచుకొనిరి

హిజ్రీ 8వ సం॥లో షాబాన్ నెల వచ్చెను. అప్పటికి హుదైబియా శాంతి ఒప్పందానికి 22 నెలలు గడిచిపోయెను. అప్పుడు బనూ బకర్‌లోని ఒక వ్యక్తి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను అవమానపరుస్తు కొన్ని హేళన పద్యాలను వినిపించెను. బనూ ఖజాఅలోని ఒక నవయువకుడు ఆ వ్యక్తిని పాడుతుండగా విన్నప్పుడు అతణ్ణి కొట్టి అతని తల పగులగొట్టెను. ఈ సంఘటన వలన రెండు తెగలలో వివాదం ఏర్పడెను. ఇంతకుముందే ఈ తెగ మధ్య శత్రుత్వం కొనసాగుతుండెను. బనూ బకర్ తెగలోని ఈ హేళన పద్యాలు పాడిన వ్యక్తి బనూ బకర్‌లోని బనూ నఫాసా వంశంలోని ఒక సభ్యుడు. ఆ కవిని బనూ ఖజాఅలోని ఒక నవయువకుడు గాయపర్చినప్పుడు బనూ బకర్‌లోని బనూ నఫాసా వంశం ఖురైస్‌తో బనూ ఖజాఅకు వ్యతిరేకంగా వ్యక్తులు, ఆయుధాల సహాయానికి మనవి చేసెను.

అబూ సుఫ్యాన్ తప్ప మిగతా ఖురైష్‌లు వారికి సహాయం చేస్తామని మాటిచ్చిరి. అతను ఈ సలహా ఇవ్వలేదు, అతనికి ఈ విషయం కూడా తెలియదు. ఒక కథనం ప్రకారం అతనితో సలహా కోరినప్పుడు అతడు యుద్ధానికి నిరాకరించెను. అయినను ఖురైష్ ఆయుధాలు, అశ్వములు, మనుషులతో వారికి సహాయం చేసెను. బనూ ఖజాఅకు ఆత్మ రక్షణ అవకాశం లేకుండా వీరందరు గోప్యంగా దాడి చేసిరి. ఒప్పందం వలన బనూ ఖజాఅ తమను తాము సురక్షితంగా భావిస్తున్నందున వారు నిర్లక్ష్యంగా ఉండిరి. ఖురైష్, బనూబకర్ మరియు బనూ నఫాసా వతీర్ ప్రదేశాన కలుస్తామని వాగ్దానం చేసుకొనిరి. ఇది పవిత్ర మక్కాలో క్రిందికి ఉన్న ప్రాంతం. బనూ ఖజాఅ గృహాలు ఇదే ప్రాంతంలో ఉండెను. ఈ వ్యతిరేకులు నిర్ణీత సమయాన అక్కడ కలుసుకున్నారు. ఖురైష్ నాయకులు వస్త్రధారణ మార్చుకొని, ముఖంపై ముసుగు ధరించి ఉండిరి.

దీనిని చరిత్రపరంగా హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) కూడా ప్రస్తావించి ఉండిరి. ఇట్లు వ్రాశారు. దాడి చేయకుండా ముస్లింలను నిలువరించుటకు అబూ సుఫ్యాన్‌ను మక్కా వాసులు మదీనాకు పంపిరి. అబూ సుఫ్యాన్ మదీనా చేరుకొని తాను హుదైబియా ఒప్పందం సమయాన లేనందున క్రొత్తగా ఒప్పందం కుదుర్చుకోవాలని పట్టుబట్టెను. కానీ అతని మాటకు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. ఎందుకనగా సమాధానం ఇవ్వడంతో రహస్యం బయట పడే అవకాశముండెను. ఆందోళనకు గురైన అబూసుఫ్యాన్ నిరాశతో మస్జిద్‌లో నిలబడి ఇట్లు ప్రకటించెను. ఓ ప్రజలారా! మక్కా ప్రజల తరపున నేను మీ కొరకు శాంతిని ప్రకటిస్తున్నాను. ఈ విషయాన్ని విని అతని అవివేకంపై ముస్లింలు నవ్వుకొనిరి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఓ అబూసుఫ్యాన్! నువ్వు ఈ విషయాన్ని ఏక పక్షంగా ప్రకటిస్తున్నావు. మీతో మేము ఇలాంటి ఏ ఒప్పందం కుదుర్చుకోలేదు.

సారాంశమేమనగా ఇదే సంఘటనను ప్రస్తావిస్తు హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ రజియల్లాహు అన్హు తమ పద్ధతిలో ఇట్లు వ్రాశారు. అనగా హజ్రత్ మైమూన (రజి) ఇట్లు ఉల్లేఖించారు. నా వంతులో ఉండగా ఒక రోజు రాత్రి నా వద్ద నిద్రిస్తున్న పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తహజ్జుద్ కొరకు లేచినప్పుడు వారు సల్లం వుజూ చేసుకుంటుండగా ఇట్లనిరి. లబ్బైక్, లబ్బైక్, లబ్బైక్

అన్నట్లు నాకు వినిపించెను. (అనగా నేను హాజరైనాను) దాని తర్వాత వారు సల్లం ఇట్లనిరి. నుసిర్త, నుసిర్త, నుసిర్త. (అనగా నీకు సహాయం చేయబడును.) వారు సల్లం బయటికి వచ్చినప్పుడు నేనిట్లు అడిగినాను. ఓ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం! ఎవరైనా వ్యక్తి వచ్చినారా! మీరు అతనితో మాట్లాడుతుండిరి. వారు సల్లం ఇట్లనిరి. అవును పరోక్ష రూపంలో నా ముందట ఖజాఅ వారి ఒక బృందం హాజరయ్యెను. వారిట్లు మొత్తుకుంటుండిరి. మేము అల్లాహ్ ప్రమాణంగా చెప్తున్నాం. మేము నీతో, నీ తాత ముత్తాతలతో ఒప్పందం చేసుకున్నాం. మేము నీకు సహాయం చేస్తూ వచ్చాం. కానీ ఖురైష్‌లు మాతో చేసిన ఒప్పందాన్ని ఉల్లంఘిస్తు మాలోని కొందరు సజ్దాలో ఉండగా మరికొందరు రుకులో ఉండగా రాత్రి పూట మాపై దాడి చేసి మమ్ములను హత్య చేశారు. ఇప్పుడు మేము నీ సహాయాన్ని పొందుటకు వచ్చినాము. అనగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇంకా ఇట్లనిరి. పరోక్షంగా ఖజాఅ మనిషి నిలబడి ఉన్నట్లు నేను చూశాను. ఆ వ్యక్తి నాకు కనిపించినప్పుడు నేను లబ్బైక్, లబ్బైక్, లబ్బైక్ అనగా మీ సహాయం కొరకు నేను హాజరైనాను అని మూడు సార్లు చెప్పాను. అనంతరం నుసిర్త, నుసిర్త, నుసిర్త అనగా నీకు సహాయం చేయబడునుని కూడా మూడు సార్లు అన్నాను. హజ్రత్ ఆయిషా (రజి) ఇట్లు తెలిపిరి. అదే రోజు ఉదయం పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నా ఇంటికి వచ్చి ఇట్లనిరి. ఖజాఅకు ఒక ప్రమాదకర సంఘటన సంభవించినది. హజ్రత్ ఆయిషా (రజి) ఇట్లనిరి. ఖజాఅకు సంభవించే ప్రమాదకర సంఘటనను నేను అర్థం చేసుకున్నాను. ఎందుకనగా వారు మక్కా సరిహద్దులో ఉన్నారు. బనూ బకర్‌తో మక్కా వారు ఒప్పందం కుదుర్చుకున్నారు. కావున వారు ఖజాఅపై దాడి చేయవచ్చునని భావించాను. కావున నేనిట్లు అడిగినాను. ఓ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం! తాము ప్రమాణం చేసిన తర్వాత ఖురైష్‌లు ఒప్పందాన్ని భంగిపరిచి, ఖజాఅపై దాడి చేయుట సంభవమేనా! వారు సల్లం ఇట్లనిరి. అల్లాహ్ తఆలా నిర్ణయం వలన వారు ఈ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తున్నారు. ఆ నిర్ణయం ఏమనగా దాడి చేసే అనుమతి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంనకు లేకుండెను. ఒప్పందం భంగపరచినప్పుడు అనుమతి లభించెను. హజ్రత్ ఆయిషా (రజి) ఇట్లనిరి. నేనిట్లు ప్రశ్నించితిని. ఓ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం! దీని ఫలితం మంచిగా వెలువడునా! వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. అవును దీని ఫలితం మంచిగానే వెలువడును.

దీని మరిన్ని వివరాలు తర్వాత ప్రస్తావించబడును. ఇన్ షా అల్లాహ్.

ప్రస్తుత ఈరాన్ మరియు ఇజ్రాయెల్ యుద్ధాన్ని ఉద్దేశిస్తు దుఆలకు పిలుపునిస్తు హుజూరె అన్వర్ అ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. ఇప్పుడు ప్రపంచ సర్వసాధారణ పరిస్థితుల గురించి కొన్ని విషయాలు చెప్పదలచితిని. దుఆలు చేస్తుండ వలెనని తరుచగా చెప్తుంటాను. యుద్ధం విస్తరించే అవకాశాలు పెరగుతు పోతున్నవి. దీని అణు ప్రభావం నుండి అల్లాహ్ తఆలా మమ్ములను రక్షించాలని అల్లాహ్ తఆలాతో దుఆ చేయండి. ఎందుకనగా ఇప్పుడు ఈరాన్ మీద ఇజ్రాయెల్ దాడి చేసింది. కనుక ఈ యుద్ధం ప్రమాదకర స్థితి దాల్చింది.

ఒక్కొక్కటిగా ముస్లిం దేశాలన్నిటికి నష్టం కలిగించాలనే ఇజ్రాయెల్ ప్రభుత్వ ప్రజలు ఇప్పుడు ఆశిస్తున్నారు. కానీ ముస్లిం దేశాలు నిద్రిస్తున్నాయి. వారి స్వంత అభివృద్ధి, తమ ఇతర ప్రాధాన్యతలున్నాయి. వాటిలోనే మునిగి ఉన్నారు. ఏమి చేయవలెనో వారికి అర్థమే కావడం లేదు.

ముస్లింలు ఆచరణను కోల్పోయారు, దుఆల వైపు కూడా వారికి శ్రద్ధ లేదు. ఇటువంటి పరిస్థితిలో సంభవించే నష్టాన్ని వారు ఊహించను కూడా ఊహించలేరు. అల్లాహ్ తఆలా వారికి సబ్బుద్ధిని ప్రసాదించు గాక! వారు ఇటు వైపు దృష్టి సారించి, తమ ఐక్యతను స్థాపించుటకు ప్రయత్నింతురు గాక!

ఇది ఫలానా వర్గం, అది ఫలానా వర్గం అయినందున మేము దానికి సహకరించమని భావించ కూడదు. దేశాలన్నియు ప్రమాదంలో ఉన్నాయి. ఎందుకనగా **అల్ కుఫ్రు మిల్లతున్ వాహిదహ్** పరిస్థితి ఏర్పడినది. అనగా అవిశ్వాసులందరు ఒక వర్గంగా ఏర్పడ్డారు. కావున ఇప్పుడు ముస్లింలు కూడా ఒక వర్గంగా ఏర్పడవలెను. ఇలా జరిగినప్పుడే వీరు మనుగడ సాగించగలరు. ఇది తప్ప మరో దారి లేదు. పెద్ద నష్టం నుండి అల్లాహ్ తఆలా ప్రతి అమాయకున్ని, ప్రతి పీడితున్ని రక్షించుగాక! మనం దుఆల వైపు చాలా శ్రద్ధ చూపవలెను. ఇందుకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక! (ఆమీన్)

اَلْحَمْدُ لِلّٰہِ نَحْمَدُہٗ وَنَسْتَعِیْنُہٗ وَنَسْتَغْفِرُہٗ وَنُؤْمِنُ بِہٖ وَنَتَوَکَّلُ عَلَیْہِ۔ وَنَعُوْذُ بِاللّٰہِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَیِّئَاتِ اَعْمَالِنَا۔ مَنْ یَّھْدِہِ اللّٰہُ فَلَا مُضِلَّ لَہٗ وَمَنْ یُّضْلِلْہُ فَلَا ھَادِیَ لَہٗ۔ وَنَشْھَدُ اَنْ لَّآ اِلٰہَ اِلَّا اللّٰہُ وَنَشْھَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُہٗ وَرَسُوْلُہٗ۔ عِبَادَ اللّٰہِ رَحِمَکُمُ اللّٰہُ! اِنَّ اللّٰہَ یَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِیْتَآءِ ذِی الْقُرْبٰی وَیَنْھٰی عَنِ الْفَحْشَآءِ وَالْمُنْکَرِ وَالْبَغْیِ۔ یَعِظُکُمْ لَعَلَّکُمْ تَذَکَّرُوْنَ۔ اُذْکُرُوا اللّٰہَ یَذْکُرْکُمْ وَادْعُوْہُ یَسْتَجِبْ لَکُمْ وَلَذِکْرُ اللّٰہِ اَکْبَرُ۔